క్లుప్తంగా

అభివృద్ధి పథంలో గ్రామాలు


మాట్లాడుతున్న ఎంపీపీ డి.వెంకటేశ్వరమ్మ

కర్నూలు సిటీ: మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుండడంతో గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని ఎంపీపీ డి.వెంకటేశ్వరమ్మ తెలిపారు. గురువారం కర్నూలు మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ముందుగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. కాగా టీడీపీ ఎంపీటీసీ సభ్యులు వరుసగా నాలుగోసారి సమావేశాలకు గైర్హాజరయ్యారు. సమావేశంలో ఎంపీడీఓ అజాంఖాన్, ఉపాధ్యక్షులు నెహమియా, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యుత్ సరాఫరా వేళల్లో మార్పులు

కర్నూలు సిటీ: కర్నూలు–గుంటూరు రహదారి విస్తరణ పనుల నిమిత్తం మిలటరీ కాలనీ సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా వేళల్లో మార్పులు చేసినట్లు ఎస్పీసీడీసీఎల్ కర్నూలు రూరల్ ఏఈ ఆంజనేయశాస్త్రి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాలేజ్ ఫీడర్, అగ్రికల్చర్ ఫీడర్లకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు చెప్పారు. ఈ కారణంగా నందనపల్లె, సుదిరెడ్డి పల్లి, వెంకాయపల్లి పరిధిలోని వెంచర్లకు, జి.పుల్లయ్య కాలేజీ ఏరియాలకు సరఫరా ఉండదన్నారు. కాగా రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో అగ్రికల్చర్ ఫీడర్‌కు తెల్లవారుజామున 4 నుంచి ఉదయం 10 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్ర 5 గంటల వరకు విద్యుత్ సరఫరా చేయనున్నట్లు చెప్పారు.

మీ సేవా కేంద్రాల తనిఖీ


మీ సేవా కేంద్రం తనిఖీ చేస్తున్న డీఎల్‌డీఓ బాలకృష్ణారెడ్డి

గూడూరు: పట్టణంలోని మీ సేవా కేంద్రాలను గురువారం కర్నూలు డివిజనల్ అభివృద్ధి అధికారి బాలకృష్ణారెడ్డి తనిఖీ చేశారు. అలాగే 5వ సచివాలయాన్ని తనిఖీ చేశారు. కేంద్రాల నిర్వహణ, రికార్డులను పరిశీలించారు. జగనన్నకు చెబుదాం పోస్టర్, సిటిజన్ చార్టర్, ధరల పట్టికను సరి చూసి అక్కడే ఉన్న ప్రజలను అడిగి వాటి పనితీరు గురించి ఆరా తీశారు. మీ సేవా కేంద్రాలు సౌకర్యంగా ఉన్నాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో వైఎస్సార్ చేయూత, చేదోడు అప్లికేషన్స్‌ను తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్, ఎంపీడీఓ మాధవీలత, మెప్మా సీఎంఓ సూర్యనారాయణ ఉన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గోరంట్ల విద్యార్థి


రామాంజనేయులు

కోడుమూరు: రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండలంలోని గోరంట్ల గురుకుల పాఠశాల విద్యార్థి రామాంజనేయులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సెంసునిసా తెలిపారు. పీఈటీ హేమచంద్రికతో విద్యార్థిని గురువారం పాఠశాలలో అభినందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో అండర్–14 విభాగంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో తమ విద్యార్థి రామాంజనేయులు ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి హైజంప్, 600 మీటర్ల పరుగుపందెం పోటీలకు ఎంపికయ్యాడన్నారు.

కోలుకోలేక యువకుడి మృతి

కల్లూరు: ఉలిందకొండ పోలీసు స్టేషన్ పరిధిలోని పుసులూరు గ్రామానికి చెందిన యువకుడు బోయ పి.సుధాకర్(18) ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడు. కుటుంబ సభ్యులు మోటార్ సైకిల్ కొనివ్వలేదని మనస్తాపం చెంది ఈ నెల 10న పురుగు మందు తాగాడు. చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక బుధవారం మృతి చెందాడు. మృతుడి తండ్రి గిడ్డయ్య ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నల్లప్ప తెలిపారు.

ర్యాలీకి స్వాగతం

కర్నూలు కల్చరల్: విజయ దశమిని పురస్కరించుకుని కేరళ నుంచి నాగపూర్ వరకు నిర్వహిస్తున్న అశోక, అంబేడ్కర్ ధమ్మా ర్యాలీ గురువారం కర్నూలుకు చేరుకుంది. ప్రజా సంఘాలు, అంబేడ్కర్ సంఘాల నాయకులు బిర్లా గేట్‌లోని జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద ఘన స్వాగతం పలికారు. బిడిఫెస్ట్ సొసైటీ జిల్లా అధ్యక్షులు చిరంజీవి, వివిధ సంఘాల నాయకులు నక్కల మిట్ట శ్రీనివాసులు, శేషఫణి, రామశేషయ్య, దామోదరం రాధ, విజయలక్ష్మి, మౌలాలి, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

స్టెమ్ ల్యాబొరేటరీలు ప్రారంభం

కర్నూలు సిటీ: బిక్యాంపు, కింగ్ మార్కెట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో డిస్నీ హాట్‌స్టార్ సహకారంతో ఓ యునైటెడ్ వే ముంబయి సంస్థ ఏర్పాటు చేసిన స్టెమ్ ల్యాబొరేటరీలను గురువారం డీఈఓ డా.వి రంగారెడ్డి ప్రారంభించారు.

ప్రజల ఆరోగ్యానికి సురక్ష శిబిరాలు భరోసా

- ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



అమడగుంట్లలో జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్య సేవలపై డాక్టర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.సుధాకర్, వైద్య శిబిరాలకు వచ్చిన ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కోడుమూరు రూరల్: ప్రజల ఆరోగ్యానికి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు భరోసా ఇస్తున్నాయని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ తెలిపారు. గురువారం మండలంలోని అమడగుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత అమడగుంట్ల క్రిష్టారెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. పలువురు వైద్యులు దాదాపు 560 మందికిపైగా వైద్యం చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ భీమిరెడ్డి, ఉప సర్పంచు మోదీన్‌బాషా, ఎంపీటీసీ తిరుపతయ్య, స్థానిక నేతలు మధుమోహన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, హుస్సేన్‌నాయుడు, హనుమంతు, రామసుబ్బారెడ్డి, నంద్యాల శ్రీను, మద్దిలేటి, మధు, చంద్ర, వైద్యసిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు, వలంటీర్లు పాల్గొన్నారు.

- అమడగుంట్ల హైస్కూల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ తనిఖీ చేశారు. భోజనాన్ని రుచి చూసి వంట ఏజెన్సీ నిర్వాహకులకు పలు సూచనలిచ్చారు.

బ్రాహ్మణదొడ్డిలో..


బ్రాహ్మణదొడ్డి గర్భిణులను పరీక్షిస్తున్న స్పెషలిస్ట్ డాక్టర్ శ్రావణి

సి.బెళగల్: మండలంలోని బ్రాహ్మణదొడ్డి గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ పరిశీలించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌నూ పరిశీలించారు. కేస్‌షీట్ల రిజిస్టేషన్, ఓపీ వివరాలు, ప్రజల ఆరోగ్య స్థితిగతులను డాక్టర్లను అడిగి తెసుకున్నారు. కొందరికి కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో 201 మందికి వైద్య సేవలు అందించినట్లు డాక్టర్ శ్రావణి తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సందీప్, డాక్టర్లు సునిత, శ్రావణి, కేధార్‌నాథ్‌గౌడ్, కంటి వ్యాధి నిపుణుడు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

- సి.బెళగల్ మండలం మారందొడ్డి గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త గొల్ల మల్లికార్జున బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ గురువారం గ్రామానికి చేరుకుని మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శం

కర్నూలు సిటీ: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. కర్నూలు మండలం సుంకేసుల గ్రామంలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలు వ్యాధులను ఆరోగ్యశ్రీలోకి చేర్చారన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో పలువురికి వైద్య సేవలు అందించారన్నారు. ఇప్పుడు ఏకంగా ఆరోగ్య సిబ్బందిని ఇంటింటికి పంపి వ్యాధిగ్రస్తులను గుర్తించి స్పెషలిస్ట్ వైద్యులచేత వైద్యం చేయిస్తున్నారన్నారు. ఇలాంటి కార్యక్రమం ఎక్కడా లేదన్నారు.

అభివృద్ధికి నియంత అడ్డు

కర్నూలు మండల పరిధిలోని తుంగభద్ర తీరంలో ఐదారు గ్రామాలు ఒక నియంత చేతిల్లో చిక్కుకుని అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచిపోయారని ఎమ్మెలే సుధాకర్ అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక అన్ని గ్రామాలను అభివృద్ధి చేశామన్నారు. మునగాలపాడు–సుంకేసుల రోడ్డు వేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు నెహిమ్యా, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు డి.వాసు, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్, మండల అధ్యకులు మహబూబ్ బాషా, సచివాలయ కన్వీనర్లు హనోక్, అనురాధ, గంగిరెడ్డి, బందేనవాజ్, దేవరాజు, ఆర్.కొంతలపాడు మద్దిలేటి, వైద్యులు, పాల్గొన్నారు.


కొత్తూరులో వైద్య శిబిరానికి హాజరైన ప్రజలు

వైద్య శిబిరానికి విశేష స్పందన

పాణ్యం: మండల పరిధిలోని కొత్తూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మద్దూర్ పీహెచ్‌సీ డాక్టర్ సునీతా తదితరులు 586 మందికి వైద్యం చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. 125 మందికి కంటి చూపు సమస్య ఉండడంతో పరీక్షలు చేసి అద్దాల కోసం రెఫర్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బీరం రాజేశ్వరి, సద్దల పద్మావతమ్మ, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీదేవి, మండల సచివాలయాల కన్వీనర్ జి. సుమంత్ రెడ్డి, ఎంపీడీఓ దస్తగిరి, గగ్గటూరు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


మహిళలకు బీపీ చెక్ చేస్తున్న వైద్య సిబ్బంది

నవరత్నాలతో పేదల ఆర్థికాభివృద్ధి


మహిళకు సంక్షేమ క్యాలెండర్ అందిస్తున్న ఎమ్మెల్యే

- ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

పాణ్యం: నవరత్నాలతో పేదల ఆర్థికాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని కౌలూరులో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని వివరించి సంక్షేమ క్యాలెండర్‌ను అందజేశారు. ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న టీడీపీ నాయకుడు నల్లల మునిశేషిరెడ్డిని పరామర్శించారు. తమ ప్రభుత్వంలో పొందిన లబ్ధిని తెలియజేసి సంక్షేమ క్యాలెండర్‌ను అందించారు. అలాగే ఆరోగ్యం బాగోలేక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన బలపనూరు గ్రామానికి చెందిన వై.రమణారెడ్డికి మంజూరైన రూ.55 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి, ఎంపీపీ ఉసేన్‌బీ, వైస్ ఎంపీపీలు వెంకటేశ్వర్లు, పార్వతమ్మ, ఏపీయూఎఫ్ఐడీసీ డైరెక్టర్ కరుణాకర్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కరుణాకర్‌రెడ్డి, మండల సచివాలయల కన్వీనర్ గుద్దెటి సుమంత్‌రెడ్డి, బాలస్వామిరెడ్డి, మహానందిరెడ్డి, ఉమేష్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గగ్గటూరు శ్రీనివాసరెడ్డి, రాజన్న, మహింద్రారెడ్డి, ఎంపీడీఓ దస్తగిరి, తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్ పాల్గొన్నారు.

ఇంటి వద్దకే రేషన్ సరుకులు


మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటరమణ

గూడూరు: రేషన్ సరుకులు ఇంటి వద్దకు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని తహసీల్దార్ వెంకటరమణ అన్నారు. గురువారం రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సివిల్ సప్లై మండల స్థాయి విజిలెన్స్ కమిటీ తొలి సమావేశంలో ఆయన మాట్లాడారు. సివిల్ సప్లైలో ఎలాంటి అవకతవకలు జరగకూడదనే ప్రభుత్వం మండల, గ్రామ స్థాయిలో విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేసిందని, ప్రతి మూడు నెలలకోసారి ఈ కమిటీ సమావేశమై చర్చిస్తుందన్నారు. రేషన్ పక్కదారి పట్టకుండా కమిటీ కృషిచేస్తుందన్నారు. సీఎస్ డీటీ నవీన్‌కుమార్ మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి సమస్య ఉత్పన్నమైనా సభ్యులు తమ దృష్టికి తీసుకురావచ్చన్నారు. కో కన్వీనర్, ఎంపీపీ సునీత మాట్లాడుతూ కొన్ని గ్రామాల్లో రేషన్ గడప దగ్గరకు చేర్చడంలేదని, ఏదో ఒక చోట వాహనం ఆపి సరుకులు అందిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ ఇక నుంచి రేషన్ సరుకులు సరఫరా చేసే వాహనాలకు జీపీఎస్ ట్యాగ్ వేస్తున్నామని ఇక నుంచి అలాంటి సమస్య ఉత్పన్నం కాదని వివరణ ఇచ్చారు. సభ్యులు ఎంపీడీఓ మాధవీలత, ఎంఈఓ సునీలమ్మ పాల్గొన్నారు.

పథకాలు ప్రజలకు చేర్చండి


మాట్లాడుతున్న అధికారులు

సి.బెళగల్: గ్రామీణ ప్రాంత ప్రజలకు సకాలంలో ప్రభుత్వ పథకాలు అందించేందుకు అధికారులు కృషి చేయాలని ఎంపీపీ బొంతల మునెప్ప అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల విజిలెన్స్ కమిటీ సభ్యుల సమావేశం కమిటీ చైర్మన్, తహసీల్దార్ శేషఫణి నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విజిలెన్స్ కమిటీ కోచైర్మన్ హోదాలో సమావేశానికి హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ పల్లె ప్రాంతాల ప్రజలకు నిర్దీత గడువులోగా పౌరసఫరాల సరుకులను అందించాలన్నారు. తహసీల్దార్ మాట్లాడుతూ సరుకులను పంపిణీ చేసే సందర్భంలో డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు ప్రజలతో సఖ్యతగా మెలగాలన్నారు. ప్రభుత్వ సేవలను లబిదారుల చెంతకు చేరవేసేందుకు ఉద్యోగులు, సిబ్బంది పనిచేయాలని సీఎస్ డీటీ నవీన్ అన్నారు. సమావేశంలో ఎంఈఓ జ్యోతి పాల్గొన్నారు.

రీ సర్వేకు సహకరించాలి


తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

పాణ్యం: ప్రభుత్వం అమలు చేస్తున్న రీ సర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్ అన్నారు. గురువారం బలపనూరు, ఆలమూరు, పిన్నాపురం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే భూ సమస్యలు తొలగిపోతాయన్నారు. సర్వే చేసే ముందు రోజు రైతులకు నోటీసులు ఇస్తామన్నారు. రైతులు తమ పొలం వద్దకు తప్పకుండా రావాలని, హద్దులు చూపిస్తే సర్వే చేసి రాళ్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. 25 రోజుల పాటు రీ సర్వే జరుగుతుందన్నారు. అంతలోపు ఏమైనా సమస్యలు ఉంటే మరోమారు గ్రామ సభ నిర్వహించి అర్జీలు స్వీకరిస్తామన్నారు.

- ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలు దిగుబడి రాలేదని, కావున రీ సర్వే మార్చిన ప్రారంభించాలని బలపనూరు రైతులు తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్‌కు వినతి పత్రం అందించారు.

క్రీడలతో మానసిక వికాసం

- జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి.రంగారెడ్డి


మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రంగారెడ్డి

కర్నూలు (టౌన్): క్రీడల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం కలుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ వి.రంగారెడ్డి అన్నారు. స్థానిక స్పోర్ట్స్ అథారిటీ స్టేడియంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అథ్లెటిక్స్, సెపక్‌తక్రా, టెన్నికాయిట్, జిమ్నాస్టిక్స్ పోటీలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలన్నారు. ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య మాట్లాడుతూ గత ఏడాదితో పోల్చితే ఈ ఏడాది స్కూల్‌గేమ్స్ క్రీడలకు మంచి స్పందన వచ్చిందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు కొత్తకోటలో వైద్య శిబిరం

సి.బెళగల్: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సి.బెళగల్ మండల పరిధిలోని కొత్తకోట గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాసులు గురువారం ఒక ప్రటనలో పేర్కొన్నారు.

రైతుభరోసాకు 15 లోపు దరఖాస్తు చేసుకోండి

గడివేముల: నాలుగేళ్లలో ఏ కారణం చేతనైనా రైతుభరోసా డబ్బు పడని రైతులు ఈ నెల 15వ తేదీలోగా ఆయా గ్రామాల్లోని ఆర్బీకేల్లో దరఖాస్తు చేసుకోవాలని ఏఓ హేమసుందర్‌రెడ్డి గురువారం తెలిపారు. స్థానిక ఆర్బీకేల్లోని గ్రామ వ్యవసాయ సహాయకులకు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు పుస్తకం అందజేయాలన్నారు.

కేసీ కాల్వకు నీటి విడుదల

గూడూరు: సుంకేసుల రిజర్వాయర్ నుంచి కేసీ కాల్వకు 1,058 క్యూసెక్కుల నీరు విడుదల చేసినట్లు గురువారం నాడు డ్యాం అధికారులు పేర్కొన్నారు. రిజర్వాయర్‌లో 0.881 టీఎంసీల నీరు నిల్వ ఉందని, ఇన్‌ఫ్లో నిలిచిపోయిందని వారు తెలిపారు.

డీఎంహెచ్‌ఓ కార్యాలయ ఏఓగా అరుణకుమారి

కర్నూలు(హాస్పిటల్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(ఏఓ)గా అరుణకుమారి నియమితులయ్యారు. గురువారం ఆమె డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రామగిడ్డయ్యను కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఇదే కార్యాయంలో గతంలో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా పనిచేసిన ఆమె పదోన్నతిపై ఏఓగా మచిలిపట్నం బదిలీ అయ్యారు. తాజాగా ఇప్పుడు ఆమె తిరిగి కర్నూలుకు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఏఓ నాగమణిని ఆదోని మెడికల్ కాలేజీకి బదిలీ చేశారు.

ఈరోజు

'గడప గడపకు–మన ప్రభుత్వం'

పాణ్యం: మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ దస్తగిరి గురువారం తెలిపారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరుకానున్న ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తప్పకుండా పాల్గొనాలన్నారు.

ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

గడివేముల: మండల పరిధిలోని చందుకూరు గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాల ఆవరణంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, డాక్టర్ మొల్లా జబీన్ గురువారం తెలిపారు.

ప్రజల చెంతకే వైద్యం

- రాష్ట్రీయ బాల స్వాస్థ్య అధికారిణి హేమలత


చిన్నారిని పరిశీలిస్తున్న రాష్ట్రీ బాల స్వాస్థ్య అధికారిణి హేమలత

కల్లూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో గ్రామాల్లో ప్రజల చెంతకే నాణ్యమైన వైద్యమందుతుందని రాష్ట్రీయ బాల స్వాస్థ్య అధికారిణి హేమలత అన్నారు. గురువారం కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఎ.గోకులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఆమె పరిశీలించారు. వైద్యులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలేరియా, డెంగీ, బీపీ, మధుమేహం, హిమోగ్లోబిన్, కంటి, గల్ల (ఉమ్మి) పరీక్షలు చేస్తున్నట్లు చెప్పారు. వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గిడ్డమ్మ, పీహెచ్‌సీ డాక్టర్లు, స్పెషల్ డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్నూలులో సంపూర్ణేష్ బాబు సందడి


సంపూర్ణేష్‌బాబుకు బొకే అందజేసి స్వాగతం పలుకుతున్న రాయపాటి శ్రీనివాస్

కర్నూలు కల్చరల్: ప్రముఖ కామెడీ కింగ్, సినీ హీరో సంపూర్ణేష్ బాబు కర్నూలులో సందడి చేశారు. గురువారం జ్యోతి మాల్‌లోని ఐనాక్స్‌లో మార్టిన్ లూథర్ కింగ్ చిత్రం ప్రీమియర్ షోలో ఆయన పాల్గొన్నారు. చిత్ర దర్శకులు పూజా కొల్లూరు, నిర్మాతలు ఎస్.శశికాంత్, చక్రవర్తి, రామచంద్ర, కో ప్రొడ్యూసర్ వెంకటేష్ మహా, తెలుగు షార్ట్ ఫిలిం అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్‌తో కలిసి సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ ఈ చిత్రాన్ని ఈనెల 27న విడుదల చేస్తున్నామన్నారు. ఓటు హక్కుకు ఉండే ప్రాధాన్యతను తెలిపే కథాంశంతో తెరకెక్కించిన ఈ చిత్రాన్ని ఆదరించాలన్నారు.

త్యాగధనులను గౌరవించుకోవాలి


కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ పి. సుధాకర్, వైద్య విద్యార్థులు

కర్నూలు(హాస్పిటల్): మన భూమి కోసం పోరాడి అశువులు బాసిన, పోరాడుతున్న వీరులను గౌరవించుకోవాలని కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుధాకర్ తెలిపారు. గురువారం కళాశాలలోని ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో 'మేరి మాటి మేరా దేశ్, అమృత్ కలష్ యాత్ర మాతి కో నమన్ వీరోస్ కా వందన్ క్యాంపెయిన్ కింద మన భారతీయ ధైర్యవంతుల జ్ఞాపకార్థం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ నిర్వహించి, అనంతరం దేశం పట్ల వైద్యవిద్యార్థుల నిబద్ధతను పేర్కొంటూ స్వాతంత్ర్యసమరయోదుల జ్ఞాపకార్థం మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయిసుధీర్, డాక్టర్ లక్ష్మీబాయి, డాక్టర్ ఎస్. సింధియా శుభప్రద, డాక్టర్ అరుణ పాల్గొన్నారు.

ఫార్మకాలజీకి అభినందన పత్రం

కర్నూలు మెడికల్ కాలేజీలోని ఫార్మకాలజీ విభాగానికి ఇండియన్ ఫార్మాకోపియా కమిషన్, నేషనల్ కో ఆర్డినేషన్ సెంటర్ ఫర్ ఫార్మకోవిజిలెన్స్ ప్రోగ్రామ్ ఆఫ్ ఇండియా వారు అభినందన పత్రాన్ని పంపించారు. కళాశాలలో శిక్షణలు, వైద్య విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు, శిక్షణ, పరిశోధనలు, ప్రాజెక్టులు మెరుగ్గా నిర్వహించినందుకు గాను ఈ ప్రశంసాపత్రాన్ని అందజేస్తూ సదరు సంస్థ సీనియర్ ప్రిన్సిపల్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ జయప్రకాష్ మెయిల్ పంపించారు.

అమృత్ కలశ యాత్రలో భాగస్వాములు కావాలి

కర్నూలు (న్యూసిటీ): అమరవీరుల త్యాగాలను దేశ పౌరులు గుర్తించుకునేలా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అమృత్ కలశ యాత్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు సూచించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం యూనివర్సిటీలో విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తీసుకొచ్చిన మట్టి, బియ్యాన్ని కలశంలో సేకరించారు. అమృత్ కలశ యాత్ర ప్రతిజ్ఞను రిజిస్ట్రార్ విద్యార్థులు, సిబ్బందితో చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు ప్రతి పౌరుడు తనవంతుగా మట్టి, బియ్యాన్ని కలశంలో సేకరించి నెహ్రూ యువ కేంద్రం ద్వారా ఢిల్లీలోని అమరవీరుల స్మారక వేదికకు పంపనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆర్డినేటర్ డాక్టర్ వెంకటప్ప, ప్రోగ్రాం అధికారి డాక్టర్ పాల్ కృపాకర్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

- మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు


ప్రగతి నివేదిక చదువుతున్న అధికారి

కోడుమూరు రూరల్: పథకాలను సకాలంలో ప్రజల దరి చేర్చడంతో పాటు, వారి సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించొద్దని అధికారులకు ఎంపీపీ గాడి రూతమ్మ, జెడ్పీటీసీ సభ్యులు రఘునాథ్‌రెడ్డి సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశంలో అధికారులు ముందుగా వారి వారి ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఏఓ రవి ప్రకాష్ మాట్లాడుతూ ఖరీఫ్ కింద సాగు చేసిన పంటలన్నింటిని పంట నమోదు చేశామని, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు సాగు పంటల వివరాలను ఉన్నతాధికారులకు పంపామన్నారు. రబీ సీజన్‌కు ముందుగానే రైతులకు 3 వేల క్వింటాళ్లకు పైగా సబ్సిడీ శనగ విత్తనాలు అందజేశామన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రసాద్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రజలంతా నీటిని పొదుపుగా వాడుకోవాలని, కోడుమూరులో నీటి సమస్య పరిష్కారానికి గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి 60 క్యూసెక్కుల నీటిని హంద్రీనదికి విడుదల చేశామని చెప్పారు. చిల్లబండలో నీటి సమస్య పరిష్కారానికి ఎర్రదొడ్డి నుంచి రూ.20 లక్షలతో పైపులైన్ నిర్మాణం చేపట్టామన్నారు. పీఆర్ ఏఈ గంగరాజు మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏపీఓ మోదీన్‌బాషా మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ఉపాధి పథకం కింద చేపట్టే పనుల గుర్తింపునకు గ్రామ సభలను నిర్వహించి ప్రజాప్రతినిధుల సమక్షంలో పనులను ఎంపిక చేయాలని సూచించారు. ఎలక్ట్రికల్ ఏఈ ఇస్మాయిల్ మాట్లాడుతూ మండలంలోని గోరంట్ల, చిల్లబండ, ఎర్రదొడ్డి, వెంకటగిరి, అనుగొండ గ్రామాల్లో లో ఓల్టేజీ సమస్య పరిష్కరించేందుకు ప్రభుత్వం చిల్లబండ వద్ద రూ.2 కోట్లతో చేపట్టిన 33 కేవీ సబ్‌స్టేషన్ నిర్మాణం ప్రస్తుతం ముగింపు దశకు చేరుకుందన్నారు. ఎంపీడీఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ సభలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను ఆయా శాఖల అధికారులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏపీఎం పుష్పావతి, డిప్యూటీ తహసీల్దార్ రామాంజనేయులు, ఎంఈఓ శరభయ్య, హెచ్ఓ మదన్‌మోహన్, ఏఈలు ఫారుక్ హుసేన్, సుజాత, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్‌యాదవ్, ఎంపీహెచ్ఈఓ నరసప్ప తదితరులు తమ శాఖ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్, ఉపాధ్యక్షురాలు మాధవి, ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.